ప్రజాశక్తి
బుధవారం 6 సెప్టెంబర్ 2023
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

గురువులతోనే మెరుగైన సమాజం

- రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ వేడుకల్లో వక్తలు
- 196 మందికి అవార్డులు, ఘన సత్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గురువులతోనే మెరుగైన సమాజం సాధ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని తలపెట్టిన రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ కట్టమంచి రామలింగా రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోంద న్నారు. విద్యార్థులను క్రమ శిక్షణగల భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఉపాధ్యాయులంతా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చూపిన మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ఒక విద్యార్థి ప్రతిభావంతుడై ఎదిగితే అతనితో పాటు అతని కుటుంబం మొత్తం వృద్ధిలోకి వస్తుందని, కుటుంబ గౌరవం పెరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, ఎపిఎస్ సిహెచ్ఇ చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి.ప్రసాద్ రెడ్డి, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, పార్లమెంటు సభ్యులు బి.వి.సత్యవతి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మిగతా 2లో..

మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

కళా ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు

విశాఖ సిపిగా రవి శంకర్

లా అండ్ ఆర్డర్ డిసిపిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్‌లో అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న 1994 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఎ.రవి శంకర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. ఐదు నెలలుగా విశాఖ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న 2005 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన సిఎం త్రివిక్రమ్ వర్మను ఐజీగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు విభాగానికి బదిలీ చేశారు. అలాగే విశాఖపట్నం నగర లా అండ్ ఆర్డర్ డిసిపిగా విధులు నిర్వహిస్తున్న 2016 ఐపిఎస్ బ్యాచ్‌కి చెందిన వాసన్ విద్యాసాగర్ నాయుడును గ్రేహౌండ్స్ ఎస్‌పిగా బదిలీ చేశారు. అతని స్థానంలో అనంతపురం ఎస్‌పిగా పని చేస్తున్న కంచి శ్రీనివాసరావును విశాఖపట్నం నగర లా అండ్ ఆర్డర్ డిసిపిగా నియమించారు. నగర పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ్ వర్మ, డిసిపి విద్యాసాగర్ నాయుడు ఏప్రిల్ మొదటి వారంలో ఒకేసారి బదిలీపై విశాఖకు వచ్చి ఒకేసారి బదిలీ వెళ్లడం గమనార్హం.

రవి శంకర్,

శ్రీనివాసరావు

అనకాపల్లి డిఆర్‌ఓగా దయానిధి



ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి : జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్‌ఒ)గా బి.దయానిధిని ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఎపిఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్ డిఆర్‌ఒగా పనిచేస్తున్న డి.అనితను విజయనగరం జిల్లా డిఆర్‌ఒగా బదిలీ చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇక్కడ డిఆర్‌ఒగా పనిచేసి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన పి.వెంకటరమణను కృష్ణా జిల్లా డిఆర్‌ఒగా బదిలీ చేసింది. బుధవారం ఉదయం 10.30 గంటలకు దయానిధి బాధ్యతలు స్వీకరించనున్నారు.

వారం రోజులుగా సచివాలయం మూసివేత

వార్త 8లో..

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం

వార్త 8లో..

యువతిపై బ్లేడుతో దాడి

వార్త 3లో..

లారీని ఢీకొట్టి నుజ్జునుజ్జయిన ప్రైవేటు బస్సు, ఇన్‌సెట్‌లో తీవ్రంగా గాయపడ్డ బాలుడు

నక్కపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి : 14 మందికి గాయాలు వార్త 3లో..

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించండి

సిపిఎం, సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్

ప్రజాశక్తి - అనకాపల్లి : వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా అనకాపల్లి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఆగస్టు 31కి ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 81,992 హెక్టార్లకుగాను 33,939 హెక్టార్లు సాగు మాత్రమే నమోదైందని తెలిపారు. జిల్లా సగటు వర్షపాతం - 19 శాతం లోటు ఉందని, 24 మండలాలకుగాను అనకాపల్లి, యలమంచిలి, మునగపాక, రాంబిల్లి, అచ్యుతాపురం, కె.కోటపాడు, నాతవరం, నక్కపల్లి, మాకవరపాలెం, పాయకరావుపేట, సబ్బవరం ప్రాంతాల్లో తీవ్ర వర్షపాతం లోటు ఉందని అన్నారు. వరి సాధారణ విస్తీర్ణం 54,584 హెక్టార్లకుగాను 25,110 హెక్టార్లు నమోదైందన్నారు. ఉడుపులు ఉడిసిన ప్రాంతాల్లో కూడా వర్షాలు లేక వరినాట్లు ఎండిపోతున్నాయని, ఆకులు బీటవారడం అన్నిచోట్లా ఉందని తెలిపారు. నక్కపల్లి మండలం గొడిచెర్ల రెవెన్యూ పరిధిలో మొత్తం 2200 ఎకరాల వ్యవసాయ భూమి వుండగా అందులో సుమారు 1200 ఎకరాల్లో వరిసాగుకు ఉపక్రమించి, వరినాట్లు వేసి మొత్తం సిద్ధం చేసుకున్నా వర్షాలు లేని కారణంగా ఆకులు ఎండిపోవడంతో ఆ ప్రాంతంలో దుర్భర పరిస్థితి కనిపిస్తోందన్నారు. దీంతో రైతులు దిక్కుతోచక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. భవిష్యత్తులో కరువు నివారణ చర్యలు చేపట్టేందుకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువలను పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించాలని, జలాశయ ఆయకట్టును స్థిరీకరించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

రైతాంగాన్ని ఆదుకోండి

అనకాపల్లి జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించి, నష్టపోయిన రైతులు, కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేసింది. అనకాపల్లిలోని దొడ్డి రామునాయుడు కార్మిక, కర్షక నిలయంలో మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో జిల్లా కన్వీనర్ మిగతా 2లో..

ప్రభుత్వ రంగాన్ని రక్షించుకుంటాం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్ సహా ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ బారి నుంచి పోరాటాలతో కాపాడుకుంటామని సిఐటియు కంచరపాలెం జోన్ కార్యదర్శి ఒ.అప్పారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 889వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సిఐటియు కంచరపాలెం జోన్ నాయకులు కూర్చున్నారు. వారినుద్దేశించి అప్పారావు మాట్లాడుతూ విశాఖ నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందడానికి ఇక్కడున్న ప్రభుత్వ రంగ సంస్థలే కారణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సంస్థల ద్వారా ఏటా కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఉండబట్టే రిజర్వేషన్లు అమలు జరిగి దళిత, గిరిజనులకు, మహిళలకు, వికలాంగులకు ఉద్యోగావకాశాలు దక్కాయన్నారు. గాజువాక ప్రాంతం తలసరి ఆదాయంలో ముందుందని తెలిపారు. ఉత్తరాంధ్ర యువతకు ప్రభుత్వ రంగ సంస్థలు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించాయన్నారు. అలాంటి పరిశ్రమలు ప్రైవేటుపరమైతే ప్రజానీకానికి తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సంఘం కంచరపాలెం జోన్ అధ్యక్షులు బి.సింహాచలం, నాయకులు ఎస్.రామగోపాల్, కె.ధర్మరాజు, పి.మూర్తి, ఎం.ఈశ్వరరావు, డి.ప్రకాష్, ఎస్.ప్రవీణ్ పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న సిఐటియు కంచరపాలెం జోన్ నాయకులు

మొదటి పేజీ తరువాయి..

గురువులతోనే మెరుగైన సమాజం

జల్లేపల్లి సుభద్ర, శాసనమండలి సభ్యులు వరుదు కల్యాణి, డాక్టర్ వేపాడ చిరంజీవి, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నాగరాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున పాల్గొన్నారు.

అవార్డులు ఇలా..

అనంతరం 196 మందికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు. ఈ అవార్డుల్లో స్కూల్ ఎడ్యుకేషన్ కేటగిరీలో 65 మంది, ప్రొఫిషియన్సీ ఇన్ ఇంగ్లీష్ విభాగంలో 10 మంది, నేషనల్ అవార్డు ఆస్పిరెన్స్ విభాగంలో ముగ్గురు, కెజిబివి కేటగిరీలో ఆరుగురు, ఎపి మోడల్ స్కూల్ కేటగిరీలో ఇద్దరు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ విభాగంలో 26 మంది, టెక్నికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 10 మంది, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ విభాగంలో ఎనిమిది మంది, కాలేజ్ ఎడ్యుకేషన్ విభాగంలో 21 మంది, ఇంజినీరింగ్ ఫార్మసీ కళాశాలల విభాగంలో ఐదుగురు, హయ్యర్ ఎడ్యుకేషన్ విభాగంలో 40 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. వేదికల్లో విద్యార్థులు తమ కళారూపాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

అనకాపల్లిని కరువు జిల్లాగా ప్రకటించండి

ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, కరువు దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. చెరుకు తోటలకు సైతం ఎదుగుదల లేక అపార నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జిల్లా కో - కన్వీనర్ బాలు గాడి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యంతో జరిగిన నష్టంతో పాటు పాలకుల నిర్లక్ష్యమూ రైతాంగాన్ని దెబ్బతీస్తోందన్నారు. పాడైపోయిన గ్రోయిన్లు, నీటి పారుదల కాలువలు దెబ్బతిని ఉన్న కొద్దిపాటి నీరు కూడా వృథా అవుతోందని తెలిపారు. కౌలురైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కమిటీ సభ్యులు పిఎస్.అజయ్ కుమార్, కోరిబిల్లి శంకర్రావు, క్రి అప్పారావు తదితరులు మాట్లాడుతూ కరెంటు కోతలూ రైతాంగాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. పలువురు వలసలు పోతున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించి, రాబోయే రోజుల్లో ఆహార కొరత ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

నోట్ పుస్తకాలు, స్టేషనరీ కిట్స్‌ను అందజేస్తున్న మేయర్ హరివెంకట కుమారి

విద్యారంగానికి క్రెడాయి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ముఖ్యంగా విద్యా రంగానికి విశేషమైన సేవలు అందిస్తున్న క్రెడాయి నిర్వాహకులు అభినందనీయులని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. నగరంలోని ఆరిలోవ ఎంపిపి పాఠశాలలో మంగళవారం టీచర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రెడాయి విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ కిట్స్‌ను మేయర్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇదే పాఠశాలకు గతంలో విద్యుత్, ప్లంబింగ్ సామగ్రిని క్రెడాయి నిర్వాహకులు అందజేసి ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. అలాగే మధురవాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆధునిక తరగతి గదిని నిర్మించారని చెప్పారు. కార్యక్రమంలో క్రెడాయి విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు వరదా ధర్మేంద్ర, చైర్మన్ కెఎస్ఆర్‌కె.రాజు (సాయి), సివైడబ్ల్యు కో-ఆర్డినేటర్ బివి.శ్రీధర్ పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ఎక్కడ ?

- విశాఖ నగరంలో నిరుద్యోగులు భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ మంగళవారం ఉదయం ఎంవిపి కాలనీ సమతా కళాశాల నుంచి ఎ.ఎస్.రాజా కళాశాల వరకూ నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎపి ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడారు. జాబ్ క్యాలెండర్ ఎక్కడని ప్రశ్నించారు. జిఒ నెంబర్ 98ని రద్దు చేయాలని, గ్రూపు - 2 ఉద్యోగాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఆనాడు పాదయాత్రలో జాబ్ క్యాలెండర్ పేరిట జగన్ గొప్పగా ప్రకటనలు చేశారని, హామీలు ఇచ్చారని, అవన్నీ నేడు ఏమయ్యాయని మండిపడ్డారు. నిరుద్యోగులను నట్టేట ముంచి మోసం చేసిన ఆయనకు రానున్న కాలంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గ్రూప్ - 1, గ్రూప్ - 2 పోస్టులను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జెఎసి కన్వీనర్ సిద్ధు, కో - కన్వీనర్ పవన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నిరుద్యోగులు

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఇక నమ్మబోరని మాజీ ఎమ్మెల్యే, టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. మంగళవారం దక్షిణ నియోజకవర్గం 27వ వార్డులో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నుంచి తమకు విముక్తి కలిగించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు (బుజ్జి), టిడిపి వార్డు అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT NARSIPATNAM
O.S.NO. 301/2022, 0.5. R1 & 5

Between:
Kalla Nooka Raju . . . .Plaintiff
And:
Setty Rama Krishna . . . Defendant
To
Defendant :
Setty Rama Krishna Teacher, S/o. Chinna Demudu, M.P.P. School, Yerrabommala (V) Kommangi (P.O), Chinthapalli (M) A.S.R.R. Dist.

SUIT SUMMONS

యిందలి ప్రతివాది పై O.S. 301/2022 దావా పరిహారం నిమిత్తం శ్రీకోర్టు వారు అదేశము ప్రకారము మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు పంపడమైనది. సదరు విషయములో మీకు ఎట్టి ఆక్షేపణలయున్నను తే:21-09-2023దీ ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చ వలెను. లేనిచో మీ పై పరోక్షంగ తీర్మానం చేయుదురు.

Hg Dt. 21-09-2023
RUTHALA APPA RAO
Advocate
Narsipatnam-531116
Cell : 984930515
Narsipatnam
Dt. 05-09-2023

మహారాజశ్రీ విజయనగరం జిల్లా ఫ్యామిలీ కోర్టు
FCOP 8 / 2023

పిటీషన్:
బంక పూజ & కెల్లపూజ . . . వాది
అండ్:
బంక హేమంత్‌కుమార్ . . . ప్రతివాది
టు:
బంక హేమంత్‌కుమార్,
తండ్రి ఏల్లాజీ, R/o. కొత్తసాలిపేట
చౌల్ట్రీ దగ్గర, జగదాంబ జంక్షన్,
విశాఖపట్నం మున్సిపాలిటీ మరియు జిల్లా.

పై నెంబరు గల కోర్టు యందు వాది విడాకుల దావా నమోదు చెయ్యగా శ్రీకోర్టు వారు వాదిని ఆర్డరు జారీ చేసిన ప్రకారము పలుమార్లు నోటీసులు పంపించినను మీరు తీవ్ర జాప్యం చెయ్యడం వల్లన తిరిష్కరించుటచే వలన తేది: 26-9-2023న వాయిదా కలదని ఈ నోటీసు పత్రికా ముఖంగా మీకు తెలియజేయమని శ్రీకోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున వాయిదా రోజున అనగా **తేది: 26-9-2023 ఉదయం 10-30 ని॥లకు** మీరు గాని మీ న్యాయవాదిగారి ద్వారా గాని పై కోర్టునకు హాజరై మీ వాదనను తెలియజేయ వలెను. లేనియెడల శ్రీకోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించుదురని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

యల్.శంకరరావు
అడ్వకేట్, విజయనగరం.
సెల్: 9966565557

మహారాజశ్రీ విజయనగరం జిల్లా ఫ్యామిలీ కోర్టు
FCMC 4 / 2023

పిటీషన్:
బంక పూజ & కెల్లపూజ . . . వాది
అండ్:
బంక హేమంత్‌కుమార్ . . . ప్రతివాది
టు:
బంక హేమంత్‌కుమార్,
తండ్రి ఏల్లాజీ, R/o. కొత్తసాలిపేట
చౌల్ట్రీ దగ్గర, జగదాంబ జంక్షన్,
విశాఖపట్నం మున్సిపాలిటీ మరియు జిల్లా.

పై నెంబరు గల కోర్టు యందు వాది మనోవర్తి దావా నమోదు చెయ్యగా శ్రీకోర్టు వారు వాదులకు ఆర్డరు జారీ చేసిన ప్రకారము పలుమార్లు నోటీసులు పంపించినను మీరు తీవ్ర జాప్యం చెయ్యడం వల్లన తిరిష్కరించుటచే వలన తేది: 26-9-2023న వాయిదా కలదని ఈ నోటీసు పత్రికా ముఖంగా మీకు తెలియజేయమని శ్రీకోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున వాయిదా రోజున అనగా **తేది: 26-9-2023 ఉదయం 10-30 ని॥లకు** మీరు గాని మీ న్యాయవాదిగారి ద్వారా గాని పై కోర్టునకు హాజరై మీ వాదనను తెలియజేయ వలెను. లేనియెడల శ్రీకోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించుదురని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

యల్.శంకరరావు
అడ్వకేట్, విజయనగరం.
సెల్: 9966565557

IN THE HON'BLE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.39/2022 in O.S.655/2008

Between:
Kandra Konda Brahmaiah ...D.Hr/Plaintiff
And:
Gummadi Srinivasa Rao ...J.Dr/Defendant

NOTICE

To,
JDR : Gummadi Srinivasa Rao,
S/o. Late Gurumurthy, Hindu, 50 years, R/at.D.No. 56-1-55, Kancharapalem, Visakhapatnam.
Emp. Id.-53107318145, PF No.07318145, Tech (Mechanical)-1, O/o. Sr. Section Engineer (C-W) Mechanical Dept., Marripalem, NAD, Visakhapatnam-530008

Please take notice that the above named D.Hr/Plaintiff has instituted the above case against you and the matter stands posted to **14-09-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **14-09-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
PEDADA SURI BABU,
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.29/2023

Between:
State Bank of India, SME Centre, Maharanipeta, Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And:
Kukkala Ramesh ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Kukkala Ramesh,
S/o. K. Mutyala Rao, Hindu, aged 47 years, R/at D.No.24-109-25/2, Chinagantyada, Behind More Super Market, Kanithi Road, Visakhapatnam-530026.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of loan amount with subsequent interest and costs and other reliefs. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **29-09-2023 at 10:30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
Smt. **L.V. RAMANI,**
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
A.S.191/2022

Between:
Sri Bantupalli Narasinga Rao ...Appellant
And:
Smt. Ainavilli Appala Narasamma & 2 others ... Respondents

NOTICE

To,
R-1:Smt. Ainavilli Appala Narasamma
W/o. Late Durga Rao, Hindu, aged 67 years, Household duties, R/at D.No.64-1-9, Annamma Shopping Complex, Opp. to Yarada Park, Sriharipuram, Malkapuram Post, Visakhapatnam-530011.

Please take notice that the above named appellant filed the above appeal against you as per proceedings in A.S.191/2022 on the file of the Hon'ble II Addl. District Judge at Visakhapatnam by Challenging the decree and judgment passed by the Hon'ble III Addl. Junior Civil Judge Court, Visakhapatnamin O.S.129/2020, dt.23-10-2022 and the matter stands posted to **26-09-2023** for your appearance. You are hereby directed to appear before the Hon'ble II Addl. District Judge Court, at Visakhapatnam either in person or through duly instructed Advocate on **26-09-2023** at **10:30 A.M.**, failing which an exparte order will be passed against you.

BEVARA SATYANARAYANA,
BEVARA (K) DEEPTHI SREE
Advocates, Visakhapatnam,

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.333/2022 in O.S.36/2013

Between:
Dogiparthi Ramesh Babu & another ...Petitioners/Plaintiffs
And
Penumatcha Satyanarayana Raju & others ...Respondents/Defendants

NOTICE

To,
Proposed Respondent/ Defendant:
R-9: B. Srinu, S/o. not know, Hindu, aged 51 years, R/at D.No.53-11-23, Maddilapalem, Visakhapatnam-13.

Please take notice that the above named petitioners/plaintiffs has instituted the above I.A against you and the matter stands posted to **12-09-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **12-09-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

D. RAMESH,
P. NARASINGA RAO &
S.S. VASU
Advocates, Visakhapatnam.

నక్కపల్లిలో ఘోర రోడ్డుప్రమాదం

ఆగి ఉన్న లారీని ఢీకొన్న సాయికృష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు

ఒకరు మృతి : 14 మందికి గాయాలు

మృతుడు విజయవాడకు చెందిన రమేష్‌గా గుర్తింపు

ప్రజాశక్తి నక్కపల్లి : నక్కపల్లి జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని సాయికృష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకరు మతి చెందగా, 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ార్వతీపురం నుండి గుంటూరు వెళుతున్న ప్రైవేటు బస్సు నక్కపల్లి దాటిన తర్వాత మనబాలవానిపాలెం జంక్షన్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొంది . ప్రమాదసమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. విజయవాడ, గొల్లపూడికి చెందిన బైసాన రమేశ్ (35), భార్య బైసాన కుమారి, 6 నెలల వయసు బాబు మోక్షిత్‌లు అనకాపల్లి పెండ్లికి వచ్చి, సోమవారం తిరుగు ప్రయాణంలో ప్రైవేట్ బస్సులో వెళుతుండగా, ప్రమాదంలో బైసాన రమేశ్ (35),మృతి చెందగా భార్య కుమారి,కుమారుడు మోక్షిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరితోపాటు బస్సులో ఉన్న ప్రయాణికులు చంద్ర, అల్లు సావిత్రమ్మ, గొల్ల శిరీష, ముప్పల వర్షిత, గొర్ల అప్పలనాయుడు, పి.కోటీశ్వరమ్మ, గొర్ల బలరాం, ఎ.గణేశ్ కుమార్, ఎస్.వెంకట వర ప్రసాద్, చిలకంటి నరేంద్ర, ఎం.దేవుడమ్మ, ఎ.ధరణి తదితరులు గాయపడ్డారు క్షతగాత్రులను స్థానిక సిహెచ్‌సిలో ప్రధమ చికిత్స అందించారు .తీవ్రంగా గాయపడిన మతుని భార్య కుమారి, కుమారుడు మోక్షిత్‌లను మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలించారు. నర్సీపట్నం ఎఎస్‌పి ఆదిరాజ్ సింగ్ రాణా సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి ,ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రమాద ఘటనపై ఆరా తీశారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

యువతిపై బ్లేడుతో దాడి

ప్రజాశక్తి -ములగాడ : పెళ్లికి నిరాకరించిందనే కారణంతో యువతి మెడపై బ్లేడుతో దాడిచేసిన ఘటన శ్రీహరిపురం నెహ్రూనగర్‌లో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన లలితశ్రీ (26), రామారావు (26) ఇద్దరూ గత కొద్ది కాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల వీరిద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. రామారావును పెళ్లి చేసుకునేందుకు లలితశ్రీ నిరాకరించింది. ఈ విషయమై పది రోజుల క్రితం ఇరు వర్గాల పెద్దలు కూర్చుని మాట్లాడుకున్నారు. రామారావుతో పెళ్లికి లలితశ్రీ అంగీకరించలేదు. సోమవారం రాత్రి భోజనం చేసిన తర్వాత లలితశ్రీ మేడపైన వాకింగ్ చేస్తుండగా రామారావు వెళ్లి పెళ్లి చేసుకోమని అడిగాడు. పెళ్లికి ఒప్పుకోకపోతే తాను బ్లేడ్‌తో కోసుకొని చనిపోతానని బెదిరించాడు. అప్పటికీ అమ్మాయి స్పందించకపోవడంతో లలిత శ్రీ కంఠంపై బ్లేడ్‌తో కోశాడు. దీంతో లలితశ్రీకి తీవ్ర రక్తస్రావమై పడిపోయింది. స్థానికులు, కుటుంబీకులు ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కంఠంపై 12 కుట్లు పడ్డాయి. ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. నిందితుడు రామారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మల్కాపురం సిఐ జిడి.బాబు ఆధ్వర్యాన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిమాండ్ ఖైదీ పరార్

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక కోర్టులో మధ్యాహ్నం మూడున్నర సమయంలో బీహార్‌కు చెందిన రిమాండ్ ఖైదీ పంకజ్‌కుమార్ యాదవ్ (27) పరారయ్యారు. పంకజ్ కుమార్ యాదవ్‌పై మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. ఆ కేసుకు సంబంధించి కోర్టు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. సెంట్రల్ జైల్లో ఉన్న ఈయనను ట్రైల్ నిమిత్తం గాజువాక కోర్టుకు పోలీసులు మంగళవారం తీసుకొచ్చారు. ఎఆర్ కానిస్టేబుల్‌తో కోర్టులో యూరినల్‌కు వెళ్తానని చెప్పాడు. కానిస్టేబుల్ చూస్తుండగానే గోడ దూకి పరారయ్యాడు. వెంటనే నగరంలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నకాబంది నిర్వహించారు.

సూపరింటెండెంట్‌కు ఎంపిడిఒగా ప్రమోషన్

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం ఎంపిడిఒ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వడ్డాది నాగేశ్వరరావుకు ఎంపిడిఒగా ప్రమోషన్ లభించింది. ప్రమోషన్‌పై కృష్ణా జిల్లాకు బదిలీ కావడంతో మంగళవారం స్థానిక ఎంపిడిఒ లవరాజు ఆధ్వర్యాన సిబ్బంది, స్థానిక నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ లవరాజు మాట్లాడుతూ, సూపరింటెండెంట్‌గా మండల పరిపాలన విభాగంలో పలుసేవలు అందించి ప్రమోషన్‌పై వెళ్తుండటం అభినందనీయమన్నారు. ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి కరుణాకరరావు మాట్లాడుతూ, ఉద్యోగస్తులు ఉన్నత పదవులకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, పార్టీ మండల అధ్యక్షులు బంక సత్యనారాయణ, గ్రామ కార్యదర్శులు నరసింగరావు, శ్రీరామ్మూర్తి, నర్సింహమూర్తి, పంచాయతీ ఇంజినీరింగ్ అధికారి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపిలు పాంద్రంకి శ్రీను, నాయకులు బోట్ట రామకృష్ణ, లొడగల రమణ, పిన్నింటి వెంకటరమణ, కోరాడ అప్పలస్వామినాయుడు, చందక అప్పలస్వామి, రౌతు శ్రీను, జిన్నాల వెంకటరమణ, పడాల రాము తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర పంట యాజమాన్యంపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం తాటితూరులో వరిలో సమగ్ర పంట యాజమాన్యంపై మంగళవారం రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చదువుల సుబ్రహ్మణ్యం హాజరై మాట్లాడారు. వరి పంటలో ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, సమగ్ర కలుపు నివారణ విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు భారంగా మారిన కూలీ ఖర్చులు తగ్గించడం కోసం ఉడుపు, కలుపుతీత, కోతలకు యంత్రాలను వినియోగించాలని రైతులకు సూచించారు. డ్రోన్‌లను ఉపయోగించి పురుగు మందులు పిచికారీ చేసుకోవడంపై అవగాహన కల్పించారు. భీమిలి డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.విజయప్రసాద్ మాట్లాడుతూ, ఎరువులు వినియోగం, పురుగు మందుల పిచికారీ తగ్గించుకోవడం గురించి తెలియచేస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా పొలంబడి క్షేత్ర సందర్శన చేసి రైతులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.శివకోమలి, విఎఎ స్వాతి రైతులు పాల్గొన్నారు.

సింహాచల దేవస్థానం ఈవోగా శ్రీనివాసమూర్తి

ప్రజాశక్తి-సింహాచలం: ఎట్టకేలకు సింహాచలం దేవస్థానం ఈవోగా డిప్యూటీ కలెక్టర్ ఎస్.శ్రీనివాస్‌మూర్తిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. గత కొంతకాలంగా ఈవో లేక అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులు చక్కబడతాయని భక్తులు, సిబ్బంది వర్షం వ్యక్తం చేశారు.

కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక బ్యాంక్ కాలనీ ఎల్లమ్మపేటలో మంగళవారం కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేశారు. 1984 ట్రైనీ ఆఫీసర్ బ్యాచ్ ఆసరా ఆర్థిక సహాయంతో 4 కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఎస్‌బిఐ అధికారి వి.ఆదిరాజు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు కుట్టు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు కె.రమాప్రభ మాట్లాడుతూ, ఆసరా చారిటబుల్ సాయంతో ఇప్పటికే 6 కుట్టు శిక్షణా కేంద్రాలు నడుస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇబి పట్నాయక్, ఆసరా సంస్థ ప్రతినిధి శ్రీనాధ, ఐద్వా నాయకులు డి గుణ, కార్మిక సంఘం నాయకులు రవ్వ నరసింగరావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

నృత్య కళాకారిణికి సత్కారం

ప్రజాశక్తి-భీమునిపట్నం: ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యాన స్థానిక కృష్ణ కూచిపూడి కళాక్షేత్రం వ్యవస్థాపకులు, కూచిపూడి నాట్యంలో శిక్షణ ఇస్తున్న కృష్ణవేణిని డాక్టర్ కాళ్ళ లావణ్య మంగళవారం స్థానిక చినబజారు కళా క్షేత్రంలో సన్మానించారు. అనంతరం జ్ఞాపికతో పాటు కృష్ణ కూచిపూడి కళాక్షేత్రానికి రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ సభ్యులు ఎం.శ్రీనివాస్, కాళ్ల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక సన్ స్కూల్ ఆవరణలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు ముచ్చట గొలిపాయి. శ్రీకృష్ణుడు, బలరాముడు, గోపికలు, యశోధ, రాధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని విలాస్‌ఖాన్‌పాలెంలో మండల పరిషత్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన గ్రామీణ గ్రంథాలయ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు మంచి జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. సెల్ ఫోన్లు విడనాడి పుస్తకపఠనం చేస్తే జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ, ఎంపిడిఒ ఎం.విజయ్‌కుమార్, మండల వైసిపి అధ్యక్షులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు సత్కారం

ప్రజాశక్తి -మధురవాడ : ఉద్యోగ విరమణ చేసిన ఎండాడ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త కొరగంజి రమణమ్మను జనసేన నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు శాఖరి శ్రీనుబాబు మాట్లాడుతూ, ఎటువంటి సదుపాయాలు లేని అంగన్‌వాడీ కేంద్రంలో సౌకర్యాలూ కల్పించేలా ఆమె తీసుకున్న చొరవ గొప్పదన్నారు.

1500 ఓటర్లు దాటితే అదనంగా పోలింగ్ కేంద్రం

ప్రజాశక్తి -భీమునిపట్నం : 1500 మంది ఓటర్లు దాటితే అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్థానిక ఆర్‌డిఒ ఎస్.భాస్కరరెడ్డి తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సాయంత్రం ఆర్‌డిఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఇంటింటా సర్వే పూర్తయిందని, ఇప్పటి వరకూ అందిన ఫారాలు ఆన్‌లైన్ చేశారని, తహశీల్దార్లు ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శిథిలావస్థలో ఉంటే కొత్తగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని వెంకన్నపాలెం ముద్దుర్తి గ్రామాల మధ్య అనకాపల్లి మెయిన్ రోడ్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అడ్డూరు గ్రామానికి చెందిన సానబోయిన దేవుడు బాబు(24) మృతి చెందారు. మృతదేహం రోడ్డు మధ్యన పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై విచారణ చేస్తున్నామని స్థానిక సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు.

పెద్దేరు నదిలో మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వడ్డాది : వి.మాడుగుల మండలం వీరవిల్లి అగ్రహారం గ్రామానికి చెందిన సయ్యపురెడ్డి నరసింహ దొర అనే మతిస్థిమితం లేని వ్యక్తి పెద్దేరు నదిలో పడి మృతి చెందాడు. వడ్డాది కస్పా గ్రోయిన్ కట్టు వద్ద మంగళవారం మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై కే కుమారస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఈ నెల 4న మధ్యాహ్నం 3 గంటల సమయంలో తన ఇంటి వద్ద బహిర్భూమికి అని చెప్పి పెద్దేరు నది వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు పడిపోయాడని, అక్కడ నుండి వడ్డాది కస్పా గ్రోయిన్ వద్దకు మృతదేహం కొట్టుకొచ్చినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ట్రాక్టరు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యలమంచిలి : ట్రాక్టరుపై నుండి జారి పడి వ్యక్తి మృతి చెందినట్లు టౌన్ ఎస్ఐ పాపినాయుడు తెలిపారు. యానాద్రి కాలువ సమీపంలోని సెయింట్ జూడ్స్ స్కూలు వద్ద మట్టిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌పై నుంచి స్థానిక ఫైర్ ఆఫీసు కాలనీకి చెందిన కాసిందేవుల వీరునాయుడు (42) జారి పడి వ్యక్తి మరణించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాలిన గాయాలతో కార్పెంటర్ మృతి

ప్రజాశక్తి -తగరపువలస : మేనత్త మందలించిందని ఓ కార్పెంటర్ శరీరంపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోగా కాలిన గాయాలతో మృతి చెందిన ఘటన ఈ నెల 4వ తేదీ రాత్రి 11.50 గంటలకు చోటుచేసుకుంది. ఎస్ఐ గంటా హరీష్ కథనం ప్రకారం.. సబ్బవరానికి చెందిన దార్ల రాజేష్ (18) గత మూడేళ్ళుగా తగరపువలసలో మేనత్త పెంటపల్లి చిన్నమ్మలు ఇంటి వద్ద ఉంటున్నాడు. కార్పెంటర్ పని చేస్తున్నాడు. గత నెల 31న మధ్యాహ్నం 3 గంటలకు తప్ప తాగి ఇంటికి రాగా మేనత్త మందలించింది. దీంతో స్థానిక పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లిన రాజేష్ పెట్రోల్ కొని ఇంటికి తీసుకెళ్లాడు. మేనత్త ఉంటుండగానే శరీరంపై పెట్రోల్ వేసుకుని నిప్పంటించుకున్నాడు. వెంటనే మేనత్త స్పందించి మంటలను ఆర్పి కెజిహెచ్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఈ నెల 4న మృతి చెందాడు. ఎస్ఐ గంటా హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో స్విగ్గీ బాయ్ దుర్మరణం

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం మండలం మిందివానిపాలెం గ్రామానికి చెందిన జోగ సురేష్ (25) స్విగ్గి డెలివరీ బాయ్‌గా విధులు నిర్వహిస్తూ మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సురేష్ ఇంటర్మీడియట్ వరకు చదివాడు. స్విగ్గి డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పెందుర్తి నుంచి బైక్‌పై మిందివానిపాలెం వస్తుండగా గుమ్మడివానిపాలెం సమీపంలో వెనుక నుంచి వస్తున్న లారీ రాంగ్ రూట్లో వస్తున్న కారును తప్పించబోయి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సురేష్ కింద పడిపోయాడు. లారీ వెనుక చక్రాలు సురేష్‌పై నుంచి వెళ్లడంతో నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం తగరపువలస ఎన్నారై ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. తల్లి భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును ఎఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యాన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆధారం కోల్పోయిన కుటుంబం

మిందివానిపాలెం గ్రామానికి చెందిన యాదవ కులస్తులైన జోగ భవానికి భర్త ఆరేళ్ల క్రితం మృతి చెందాడు. భవానీకి కుమారుడు సురేష్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్తను కోల్పోయిన భవాని కుమారుని ఆదాయంతోనే జీవనోపాధి సాగిస్తున్నారు. డ్యూటీకని వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయావా అంటూ కుమారుడిని తలుచుకుని ఏడ్వడం అందరినీ కంటతడి పెట్టించింది.

జాతీయ నేత్రదాన ర్యాలీ

ప్రజాశక్తి-వేపగుంట : నాయుడుతోటలోని శంకర్‌ఫౌండేషన్ ఆధ్వర్యాన ఆసుపత్రి నుంచి వేపగుంట వరకు మంగళవారం జాతీయ నేత్రదాన ప్రచార ర్యాలీ నిర్వహించారు. "కళ్లను దానం చేయండి- ప్రాణాన్ని కాపాడండి", "కంటికి చావు లేదు - కళ్లను దానం చేయండి" అని నినాదాలు చేశారు. శంకర్ ఫౌండేషన్ కార్నియా విభాగం డైరెక్టర్, హెచ్ఒడి డాక్టర్ నస్రెన్ ర్యాలీకి నాయకత్వం వహించారు. కార్నియా మార్పిడి కొరతను నివారించడంలో భాగంగా, నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను, మరణించిన తర్వాత కళ్లను ఎందుకు దానం చేయాలన్నదాని గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కెకె.రాజు

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వచ్చి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటికి సంబంధించి అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు ఎసిపి రఘునాథరావు, ఎసిపి శ్రీలక్ష్మి, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 70వ వార్డు పరిధి శ్రామికనగర్, ఎల్‌వి.నగర్, పల్లా చిన్నారావు వీధిలో సుమారు రూ.56.50 లక్షలతో అభివృద్ధి పనులకు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రామికనగర్‌లో రూ.16.5 లక్షలు, ఎల్‌వి.నగర్‌లో రూ.20 లక్షలు, పల్లా చిన్నారావు వీధిలో రూ.20 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయిన్లు నిర్మించనున్నామని తెలిపారు. విశాఖ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. అనంతరం జివిఎంసి 69వ వార్డు పరిధి షీలానగర్‌లో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, కాలువల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి, షీలానగర్ అప్ కీపింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వై.సత్యవతి, బిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

కణితి రోడ్డులో యుజిడి తవ్వకాలు
ట్రాఫిక్‌కు అంతరాయం

ట్రాఫిక్ అంతరాయంతో గుమిగూడిన ప్రజలు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 66వ వార్డు పరిధి కణితి మార్కెట్ ప్రధాన రహదారిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యుజిడి) పనులు చేపట్టడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మార్కెట్ రోడ్డు కావడం, ట్రాఫిక్ నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మంగళవారం మధ్యాహ్నం ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా యుజిడి పనులను త్వరితగతిన నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

అప్పన్నను దర్శించిన హీరో విజయ్ దేవరకొండ

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పనను మంగళవారం సినీ హీరో విజయ్ దేవరకొండ దర్శించుకున్నారు. వీరికి ఆలయ పర్యవేక్షకులు సునీల్ వర్మ, ట్రస్ట్ బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. విజయ్ దేవరకొండ ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. ఆయన్ను ఆలయ అధికారులు సాలువతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

కాంట్రాక్ట్ కార్మికుల మహాజన సభ విజయవంతం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల సొసైటీ 11వ మహాజనసభ ఉక్కునగరం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాజనసభకు 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు హాజరై మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లోనే అసంఘటిత కార్మికులకు మొట్టమొదటిసారిగా పొదుపు సహకార సంఘంగా ఏర్పడి ఎన్నో అద్భుతాలను సృష్టిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులందరూ సొసైటీలో చేరాలని, చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సహకార సంఘాలను ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో భాగంగా సభ్యుల పిల్లలకు మెరిట్ అవార్డులను అందజేశారు. సొసైటీ కార్యదర్శి పి.నారాయణరావు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు సొసైటీ స్థాపించినప్పటి నుంచి అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. సుమారు 5000 మంది సభ్యులతో రూ.10 కోట్ల టర్నోవర్ కలిగి, ఇప్పటివరకు రూ.12 లక్షలు నికర లాభాలను అర్జించిందన్నారు. బ్యాంకులతో పోల్చుకుంటే అతి తక్కువ వడ్డీ రేట్లకే సభ్యులకు రుణాలు మంజూరు చేస్తోందని, సభ్యులకు వెల్ఫేర్ కార్యక్రమాలు, సభ్యుల పిల్లలకు మెరిట్ అవార్డులు ఇస్తున్నామని తెలిపారు. సభ్యుడు ఏ కారణం చేతనైనా మరణిస్తే అతని కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ నిరంతరం పనిచేస్తుందన్నారు. సొసైటీ అధ్యక్షులు ఆడారి అప్పారావు, డైరెక్టర్లు వై.శ్యామ్‌సుందర్, కె.సత్యవతి, శశిభూషణరావు, శ్రీనివాసరావు, ఎస్.నాగకృష్ణ, సొసైటీ ప్రతినిధులు, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ పాల్గొన్నారు.

మహాజనసభలో మాట్లాడుతున్నసిపిఎం కార్పొరేటర్ గంగారావు

మేఘాద్రిపేటలో ఎమ్మెల్యే గణబాబు పర్యటన

ప్రజాశక్తి-గోపాలపట్నం : పశ్చిమ నియోజకవర్గం పరిధి నేవల్ ఎంప్లాయీస్ నివాసముంటున్న మేఘాద్రిపేట కాలనీలో ఎమ్మెల్యే గణబాబు మంగళవారం పర్యటించారు. కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్ వల్ల ఉద్యోగులు నిర్ణీత సమయంలో విధులకు హాజరుకావడం కష్టంగా ఉందని, హిందుస్థాన్ షిప్ యార్డ్, ఎస్‌బిసి పోర్ట్, హెచ్‌పిసిఎల్, కోరమండల్, రైల్వే, ఆర్‌సిఎల్, ఎస్సార్ కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ మార్గంలో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు కార్మికులు డ్యూటీకి వెళ్లే సమయంలో మార్గంలో గూడ్స్ ట్రైన్స్ రాకపోకల వల్ల గేటు మూసేయడాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఉద్యోగులు విధులకు ఆలస్యం అవుతున్నందున ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య రైళ్ల రాకపోకలు నిలిపివేయాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. లెవెల్ క్రాసింగ్ సమీపంలో ఉన్న గ్రానైట్ యార్డుకు పెద్ద పెద్ద లారీలు, ట్రాలర్స్ రాకపోకలతో ట్రాఫిక్ సమస్యతో పాటు రహదారి గతుకుల మయమైందని, దీంతో ఇక్కడ నీరు నిలిచి బురదలో వెళ్లడం ఇబ్బందికరంగా మారిందని, పలుమార్లు ప్రమాదాలకు గురై కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ యార్డును వేరే చోటకు తరలించాలని ఎమ్మెల్యేను ఉద్యోగులు కోరారు. రహదారి మరమ్మతుచేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ సరగడం రాజశేఖర్, 57వ వార్డు టిడిపి అధ్యక్షులు అజయ్, జిల్లా టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగార్జునరావు, ఇఎన్‌సి సెక్రటరీ సిహెచ్ శ్రీనివాస్, పిఎంఎల్ వర్క్ కమిటీ సెక్రటరీ నాయుడు, ఎన్‌సిసిఇ ప్రెసిడెంట్ మోహన్, నూకరాజు, శివశంకర్ నానాజీ, క్యాంటీన్ శ్రీను, రాజు పాల్గొన్నారు.

'గంగవరం' కార్మికులను మోసగించిన చరిత్ర వైసిపిది

ప్రజాశక్తి -గాజువాక : అదాని గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులను మోసగించిన చరిత్ర వైసిపిదేనని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించాలని 60 రోజులుగా గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు నిరవధిక దీక్షల చేస్తుంటే వారిని నిలువునా ముంచి వైసిపి నాయకులు పండగలు చేసుకుంటున్నారని విమర్శించారు. వైసిపి నాయకుల తీరను ఇంటింటికి వివరించాలని కోరారు. చర్చల్లో మంత్రి, అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, వైసిపి నాయకులు అదానికే వత్తాసు పలుకుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అదానీ గంగవరం పోర్డు యాజమాన్యం మెడలు వంచి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తామని చెప్పారు. 64వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోవిరి హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి కదిరి పోలరాజు, వార్డు జాయింట్ సెక్రటరీ కొవిరి పెంటయ్య, సమ్మిటి రవణ, కదిరి సత్యానందం, 75వ వార్డు టిడిపి అధ్యక్షులు నమ్మి అప్పారావు, తమరి శివప్రసాద్, పోతున వెంకటరావు. పరిటాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యకరమైన జీవితం

కిమ్స్ ఐకాన్ డాక్టర్ శిరీష

ప్రజాశక్తి -గాజువాక : పోషకాహారంతో ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని షీలానగర్ కిమ్స్ ఐకాన్ డాక్టర్ శిరీష తెలిపారు. ఏటా సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ప్రజల్లో పోషకాహారం పట్ల అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్త్రీ గర్భం దాల్చాలి అనుకునే రెండు, మూడు నెలల ముందు నుంచి సరైన పోషకాహారం తీసుకోవడం ప్రారంభించాలని పేర్కొన్నారు. ఆహారంలో పొట్టుతీయని ధాన్యాలు అంటే జొన్నలు, గోదుమలు, సెనగలు, సోయాబీన్స్ తదితరాలను తీసుకోవాలని తెలిపారు. రకరకాల ఆకుకూరలు, కూరగాయలు, రెండుమూడు రకాల పండ్లు ప్రతి రోజూ తీసుకోవాలని పేర్కొన్నారు. పాలు, పాల పదార్థాలు, మాంసాహారం అంటే లేత చికెన్, చేపలు, కోడిగుడ్లు తీసుకోవాలని సూచించారు. తల్లి తీసుకునే పోషక విలువలున్న ఆహారం వల్ల బిడ్డ ఎదుగుదల, ఆరోగ్యం ఇమిడి ఉంటాయని చెప్పారు. ప్రతి రోజూ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ మంచిగా జన్మిస్తుందని, ఐరన్ కోసం ప్రతి రోజూ మునగాకుతో చేసిన వివిధ రకాలు ఆహారం తీసుకోవాలని, వివిధ రకాల ఆకుకూరలు, ఖర్జూరం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు.

గర్భం ధరించిన మహిళలు ఇవి తీసుకోవాలి

తక్కువ సమయంలో ఎక్కువ సార్లు వివిధ రూపాల్లో ఆహారం తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ భోజనం, అల్పహారం మానివేయవద్దని పేర్కొన్నారు. రాగులు, పాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. ఐరన్ ఎక్కువగా ఉన్న ఎండు ఖర్జూరం, బీట్‌రూట్ జ్యూస్, క్యారెట్ జ్యూస్, ఫ్రూట్ జ్యూసులు తీసుకోవాలని, బెల్లం ఎక్కువగా తినాలని, రోజూ ఒక దానిమ్మపండు తీసుకోవాలని సూచించారు. నీళ్లు ఎక్కువగా తాగాలన్నారు. 7గంటలకు పాలు, ప్రోటిన్ పౌడర్, 8.30 గంటలకు బ్రేక్‌ఫాస్ట్, పండ్లు, డ్రై ఫ్రూట్స్, 11.30 గంటలకు రాగిగంజి, డ్రై ఫ్రూట్స్, వెజ్ సలాడ్, ఫ్రూట్ సలాడ్, మధ్యాహ్నం 1 గంటకు మీల్స్, చికెన్, గుడ్డు లేదా వెజ్ మీల్స్, 4.30 గంటలకు చిరుదాన్యాలు, పాయసం, పండ్లు, రాత్రి 7 గంటలకు జొన్నరొట్టె, సద్ద రొట్టె, చపాతిలు, ఎక్కువ కూరలు, ఆకుకూరలు కలిపిన పప్పు, పెరుగు, 9.30 గంటలకు మజ్జిగ ఒక అరటిపండు తీసుకోవాలని వివరించారు.

వీటికి దూరంగా ఉండాలి

నూనె, ఉప్పు, చక్కెర పదార్థాలు, చిప్స్, కుకీలు, పేస్ట్రీలు, బిస్కెట్లు, పప్పు, వేయించిన పదార్థాలు, నూడుల్స్, పాస్తా, పిజ్జాలు, బర్గర్లు, ఐస్ క్రీమ్‌లు తదితరాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మార్కెట్లలో కృతిమంగా తయారు చేసే పండ్ల రసాలు, శీతల పానీయాలు, సోడాలు, చక్కెర అధికంగా ఉండే ఇతర పానీయాలు తీసుకోవద్దని చెప్పారు. రోజూ కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలని పేర్కొన్నారు.

పింఛన్ పంపిణీ

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డులో పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సొంత నిధులతో ఆదర్శనగర్‌కు చెందిన గోగులుమట్టం కాంతానికి రూ.2750 చొప్పున ప్రతినెలా పింఛను అందిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం వైసిపి వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి రేణుక గోపాలకృష్ణ, జెసిఎస్ క్లస్టర్ ఇన్‌ఛార్జి గేదెల మురళీకృష్ణ ఆధ్వర్యాన పింఛను అందజేశారు.

పెన్షన్ రివిజన్ చేపట్టాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : బిఎస్ఎన్ఎల్‌లో పెన్షన్ రివిజన్ చేపట్టాలని, ఏడవ వేతన సంఘ సిఫార్సులకు అనుగుణంగా అమలు చేయాలని సంస్థ పెన్షనర్లు డిమాండ్‌చేశారు. ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశం ద్వారకానగర్‌లోని జిల్లా పౌర గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు హాజరయ్యారు. నాలుగు లక్షల మంది బిఎస్ఎన్ఎల్ పెన్షన్‌దారులు 2017 నుంచి పెన్షన్ రివిజన్ కోసం ఎదురుచూస్తున్నారని అసోసియేషన్ సీనియర్ సభ్యులు విఆర్‌కె.శర్మ వివరించారు. దీనిపై జివిఎల్ స్పందిస్తూ బిఎస్ఎన్ఎల్ పెన్షన్ రివిజన్‌పై తాను ఇదివరకే కేంద్ర కమ్యూనికేషన్ మంత్రికి లేఖ రాశానని తెలిపారు. విషయాలన్నీ పూర్తిగా పరిశీలించిన తర్వాత తాను మరోసారి కేంద్ర మంత్రితో సమావేశమై పెన్షన్ రివిజన్ అమలుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుప్పిలి చంద్రశేఖర్, జాతీయ ఉపాధ్యక్షులు ఎంఆర్ పట్నాయక్, ఆర్ఎస్ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా మరమ్మతు పనులు

ప్రజాశక్తి-సీతమ్మధార : అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. టైల్స్ పాడవడంతో కొత్త టైల్స్, పాడైన గోడలకు మరమ్మతులు చేస్తున్నట్లు తహశీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. మరో మూడు నాలుగు రోజుల్లో ఆధునికీకరణ పనులు పూర్తవుతాయని చెప్పారు.

తహశీల్దార్ కార్యాలంలో జరుగుతున్న పనులు

విఒఎల సమస్యలపై ఆందోళన

పని ఒత్తిడి తగ్గించాలని, వేధింపులు ఆపాలని డిమాండ్

అనకాపల్లిలో వినతిపత్రం ఇస్తున్న విఒఎలు

ప్రజాశక్తి-అనకాపల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెలుగు విఒఎల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన మంగళవారం స్థానిక డిఆర్‌డిఎ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపట్టారు. వివోఏలకు పని ఒత్తిడి తగ్గించాలని, వేధింపులు ఆపాలని, లోకోస్ యాప్ డేటాకై 5బి ఫోన్లు ఇవ్వాలని, ఉపాధిని దెబ్బతీసే 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వివోఎల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ రూపాదేవి, జిల్లా గౌరవ అధ్యక్షులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ విఒఏ పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఇటీవల కాలంలో తమకు సంబంధంలేని పనులన్నింటినీ తమ చేత చేయిస్తూ తీవ్ర పని ఒత్తిడికి గురిచేయడం, టార్గెట్స్ విధించి అధికారులు తీవ్రంగా వేధింపులకు గురిచేయడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్వాక్రా సభ్యులచే కోళ్ల అమ్మకాలు, మొక్కలు అమ్మకాలు, విత్తనాలు అమ్మకాలు, పాల వెలుగు పేరుతో అమూల్ డెయిరీకి పాలు పోయించేందుకు సంబంధించిన సర్వేయని ఇలా వివిధ రకాల లక్ష్యాలను ఇచ్చి తప్పనిసరిగా విఒఏలను పొమ్మనకుండా పొగపెట్టే చర్యలకు పూనుకోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.సూరిబాబు, జిల్లా అధ్యక్షులు కోశాధికారి కె.లక్ష్మీ ప్రసన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్, గనిశెట్టి సత్యనారాయణ, రాజేష్, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ఎపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల వేతనాలు వ్యక్తిగత అకౌంట్‌లో వేయాలని, విఒఎల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రెండు సంఘాల గౌరవ అధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. జాబ్ చార్ట్ అమలు జరపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వర్క్ డన్ పద్ధతి తీసేయాలన్నారు. పని భారం తగ్గించాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. యూనిఫారం, ఐడి కార్డులు ఇవ్వాలని, రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఆర్‌పిలకు పరీక్ష నిర్వహించి సిఒలుగా నియమించాలన్నారు. 5జి సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు. వాలంటీర్ ఐడితో విఒఎతో పని చేయించరాదన్నారు. పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌పి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్.అలివేణి, కార్యదర్శి గల్లా అమ్మాజీ, విఒఎల సంఘం జిల్లా అధ్యక్షురాలు పి.అపర్ణ, నాయకులు వి.శ్రీలక్ష్మి, ఎ.శారద, యు.పార్వతి, కె.కాంతమ్మ, సిహెచ్.సత్యవతి, కె.నాగమణి, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు.

విశాఖలో ఆందోళన చేస్తున్న విఒఎలు, ఆర్‌పిలు

నీరు లేని వరి పొలాన్ని పరిశీలిస్తున్న నాయనబాబు

కె.కోటపాడును కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు

వర్షాభావ పరిస్థితుల్లో నేపథ్యంలో కె.కోటపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు, మండల నాయకులు వనము సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం వారు పర్యపించి నాటిన వరి నాట్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలో 28.24 హెక్టార్లు ఈ ఖరీఫ్ సీజన్లో వరి సాగు చేయవలసి ఉండగా ప్రస్తుతానికి.16.08 హెక్టార్లు మాత్రమే వరి సాగు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 65శాతం మాత్రమే వరి నాట్లు వేశారని, మిగిలిన భూమంతా ఖాళీగా ఉందన్నారు. పంపు చెట్ల ద్వారా నీరు తోడి వరినట్లు వేయడం వల్ల ఎకరానికి 22 వేల రూపాయలు ఖర్చు అయిందని రైతులు తమ వద్ద వాపోయారని తెలిపారు. ఖర్చులు ఎక్కువైన పంట దిగుబడి మాత్రం తక్కువ వస్తుందని, పెట్టిన ఖర్చులకు వచ్చిన ఆదాయానికి ఏమాత్రం పొంతనలేదని చెప్పారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు.

బుచ్చయ్యపేటలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

మండలంలో భారీ వర్షం

ప్రజాశక్తి బుచ్చయ్యపేట : అల్పపీడనం ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం భారీగా వర్షం కురిసింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో ఎక్కడికి అక్కడే నీరు నిలిచిపోయింది. పొలాల్లో భారీగా నీరు చేరింది. భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దిబ్బిడి, బుచ్చయ్యపేట, రాజాం తదితర గ్రామాల్లో వర్షపునీరు రోడ్డుపై ప్రవహించి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పలు గ్రామాల్లో పంట పొలాల్లో నీరు చేరడంతో వ్యవసాయ పనులు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో

విద్యార్థులు భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని అనకాపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) మురళీకృష్ణ కోరారు. స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆన్ ఇంజనీరింగ్ కళాశాల (డైట్)లో నసా ముక్త భారత్ అభియాన్ (డ్రగ్స్ ఫ్రీ ఇండియా) కార్యక్రమం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో డైట్ కళాశాల సెమినార్ హాలులో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మద్యం, గంజాయి వంటివి సేవించడం వలన మానసికంగా కుంగిపోయి జీవితం నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు అలవరచుకోవద్దని హితవుపలికారు. కళాశాల పరిసరాల్లో గానీ, బయట ప్రాంతాలలో ఎటువంటి డ్రగ్స్ వినియోగం కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మత్తుపదార్థాల నివారణకు సంబంధించి అన్నివర్గాల వారికి అవగాహన కల్పించేందుకుగాను అనకాపల్లి జిల్లాలో 138 అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ అరికట్టేందుకు గాను ఆపరేషన్ పరివర్తన అనే కార్యక్రమం ప్రారంభించామన్నారు.

ఎస్‌పిని సత్కరిస్తున్న డైట్ యాజమాన్యం

భూరీసర్వేలో పేర్లు తప్పిపోవడంపై ఆందోళన

ప్రజాశక్తి - రావికమతం : సమగ్ర భూ రీసర్వే ప్రక్రియలో డిఎల్ఆర్‌లో నమోదు కాని రైతుల భూములను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు అన్నారు. ప్రభుత్వం ఇటీవల కవగుంట పంచాయతీలో చేపట్టిన రీసర్వేలో కొంతమంది రైతుల పేర్లు డిఎల్ఆర్‌లో రాకపోవడం, అనంతరం పాసుపుస్తకాలు రాకపోవడంపై భూయజమానులు ఆందోళన చెందుతున్నారు. విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తహసీల్దారు, సర్వే బృందం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు విఆర్ఓ సత్తిబాబు, సర్వేయరు రవి, మంగళావరం సర్పంచ్, రైతులు సమక్షంలో క్షేత్రస్థాయిలో మిగిలిపోయిన 25మంది రైతుల భూములను పరిశీలించి, వారి పేర్లను నమోదు చేసుకున్నారు. కార్యక్రమం విఆర్ఎ శ్రీను, రైతులు రాబ్బా వరహాలు, సమాల శంకరరావు ,సిద్ధలక్ష్మి, మామిడి వరహాలమ్మ, సమాల కళ్యాణం, గొల్ల వెంకన్న దొర, బీర పరశు రాం, నమ్మిరామనాయుడు, రాబ్బ నాగరాజు, దేవర మారమ్మ, రబ్బా సతీష్, పచ్చికూర రాము పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మంగళవారం తిక్కవారిపాలెం తీరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. గౌరవాధ్యక్షులుగా ఎ.రామస్వామి, అధ్యక్షులుగా ఎండి రాజు, ప్రధాన కార్యదర్శిగా పి ఈశ్వరరావు, కోశాధికారిగా టి వరహాలు, సంయుక్త కార్యదర్శిగా ఈ లక్ష్మీప్రసాద్, పి శ్రీనివాసరావు, కె రామకృష్ణ, ఆర్ రాధాకృష్ణ, జె ప్రేమ్ కుమార్, బి రమేష్ కుమార్, సిహెచ్ సునీల్ జోషి, కె నాని, ఎస్ రవిశంకర్, ఎం కిషోరు సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు ఎండి రాజు మాట్లాడుతూ సంఘంలో మనందరికీ కూడా ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు అందజేవిధంగా కృషి చేస్తామన్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

సురేష్ శాంతోకు ఘనంగా అంతిమ వీడ్కోలు

భారీ జనసందోహం నడుమ సురేష్ శాంతో అంతిమ యాత్ర

ప్రజాశక్తి-చోడవరం

సీనియర్ పాత్రికేయులు, వి.మాడుగుల ప్రజాశక్తి విలేఖరి సురేష్ శాంతోకు మంగళవారం అంతిమ వీడ్కోలు ఘనంగా జరిగాయి. సురేష్ శాంతో తీవ్ర అస్వస్థతకు గురై సోమవారం ఆకస్మికంగా మృతి చెందిన సంగతి తెలిసిందే. మాడుగులలో మంగళవారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. స్నేహితులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులు సురేష్ శాంతో మృతదేహానికి సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి.కుమార్, నాయకులు పైలా ప్రసాదరావు, బిజెపి సీనియర్ నాయకులు పుట్ట గంగయ్య, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాయపురెడ్డి కృష్ణ, మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ సూర్యారావు, వెంకట్రావు, సిపిఎం మండల నాయకులు ఈరట నరసింహమూర్తి, నాగిరెడ్డి సత్యనారాయణ, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, జోగి నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అధికారి జగదీష్, స్టేట్ కౌన్సిలర్ శరగడం రామకోటి, ప్రజాశక్తి డివిజన్ ఆర్గనైజర్ వై.గణేష్, సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి శంకరరావు, ప్రజాశక్తి విలేకరులు కోవెల శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, శ్రీరామ్మూర్తి, బి.బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

శాంతోకు అంతిమ వీడ్కోలు పలికేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి, టిడిపి నేతలు కుమార్, పైలా, జనసేన నేతలు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండల కేంద్రంలోని శివాలయం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యతో ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. దీనిని ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 78 మంది కంటి రోగులకు పరీక్షించగా, వారిలో 39 మందిని కంటి ఆపరేషన్ కొరకు శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు శంకర్ ఫౌండేషన్ ఆప్తాలిక్ ఆఫీసర్ హరి చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్.అశ్వని కుమార్, స్టాఫ్ నర్స్ భవాని పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ పున:ప్రారంభం

ప్రజాశక్తి - యలమంచిలి : 20 రోజుల విరామం అనంతరం 'అన్నా క్యాంటీన్' ఎట్టకేలకు తిరిగి మంగళవారం తెరుచుకుంది. తెలుగుదేశం ఎన్ఆర్ఐ మహిళా విభాగం ఆధ్వర్యంలో గత 220 రోజులు నిర్విరామంగా రూ.5 రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించిన సంగతి పాఠకులకు తెలిసిందే. భోజనం రుచికరంగా అందించడంలో ఎదురైన ఇబ్బందులు తొలగించే ప్రయత్నంలో 20 రోజుల పాటు విరామం ప్రకటించవలసి వచ్చిందని కార్యకర్తలు విచారం వ్యక్తం చేశారు. తిరిగి ప్రారంభించిన 'అన్నా క్యాంటిన్' తొలిరోజు బోనస్‌గా కోడిగుడ్డు కూరతో 250 మందికి వడ్డించడం విశేషం. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు ఎ.రమణబాబు, సీనియర్ నాయకులు ఆడారి ఆదిమూర్తి, భీశెట్టి చిన్నారావు, పిల్లా ఆదిబాబు పాల్గొన్నారు.

పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : పర్మినెంట్ చేయాలని కోరుతూ పంచాయతీ కాంట్రాక్టు కార్మికులు మంగళవారం ఎఐటియుసి ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గనిశెట్టి ఏసుదాసు, ఏఐటియుసి అనకాపల్లి జిల్లా కన్వీనర్ వైఎన్ భద్రం మాట్లాడుతూ పల్లెలో ప్రజల ఆరోగ్యాలను కాపాడే పంచాయతీ కార్మికులను ప్రభుత్వం తీవ్రంగా మోసం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. కొన్నిచోట్ల 8 నెలల జీతాల బకాయిలు చెల్లించలేదని, నూనెలు, సబ్బులు, తువ్వాలు, వీధి నిర్వహణకు అవసరమయ్యే పనిముట్లు సైతం అందించకపోయినా వారు పని చేస్తున్నారని తెలిపారు. జీతాలు చెల్లించుకుంటే వారు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. కొన్ని చిన్న పంచాయతీలలో మూడు వేలు రూపాయలు మాత్రమే వేతనం చెల్లిస్తే ఆ కుటుంబం ఎలా బతుకుతుందని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలోకి తొక్కడం ప్రభుత్వానికి తగదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తాకాశి వెంకటేశ్వరరావు నేస్తాలు, నాయుడు, పరదేశి, ముప్పిడి రామచంద్రరావు, ఏ నాగేశ్వరరావు, రామకష్ణ, ఎస్ అప్పారావు, సత్తిబాబు పాల్గొన్నారు.

సిపిఐ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : సీపీఐ చేపట్టిన దేశాన్ని కాపాడండి, రాష్ట్రాన్ని రక్షించండి బస్ యాత్ర ముగింపు సందర్భంగా తిరుపతిలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయంలో బహిరంగ సభ వాల్ పోస్టర్స్ ను మంగళవారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారుచౌకగా అమ్ముతుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వియ్యపు రాజు, కొరిబిల్లి శంకరరావు, సత్యనారాయణ, ఈశ్వరరావు, సూరిబాబు రమణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 8న తిరుపతిలో నిర్వహించే సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.రెహమాన్, సిఎన్.క్షేత్రపాల్ పాల్గొన్నారు.

కేన్సర్ ఆసుపత్రికి గీతం నర్సింగ్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మధురవాడ న్యూఢిల్లీలోని రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇనిస్టిట్యూట్, రీసెర్చి సెంటర్‌లో నర్సింగ్ సేవలు అందించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్‌కు చెందిన 49 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో 7 గురు ఆఫ్రికా, సార్క్ దేశాలకు చెందిన వారు కావడం విశేషం. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, రాజీవ్‌గాంధీ కేన్సర్ ఇనిస్టిట్యూట్ నర్సింగ్ డైరక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ మధుమితథల్, ప్రత్యేక అధికారి బిశ్వజిత్‌దాస్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రత్నతాడి, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ డాక్టర్ వంశీ కిరణ్ సోమయాజుల, డిప్యూటీ డైరక్టర్ ప్రవీణ్ కుమార్ సైవాల్ పాల్గొన్నారు.

మా భూములను నిషేధిత జాబితా నుండి తొలగించండి

కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన బాధితుల ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

తమ భూములను నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని కోరుతూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో బాధితులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2012లో గొలగాం గ్రామ పంచాయతీకి చెందిన సర్వేనెంబర్ 137/3లో సమృద్ధి వెంచర్ను స్థాపించి 104 మంది సభ్యులకు అందులో స్థలాలు అమ్మారని తెలిపారు. ఈ సర్వే నంబర్ కు సంబంధించి సుమారు 7.30 సెంట్లు భూమిని గవర్నమెంట్ 22ఎలో పెట్టినట్టు తెలిసిందన్నారు. తమ భూములను నిషేధిత జాబితాల నుండి తొలగించమని వెంచర్ వేసిన రమణారెడ్డిని బాధితులు అడిగితే తనకు ఎటువంటి సంబంధం లేదు, మీరు నచ్చింది చేసుకోండి అంటున్నారని వాపోయారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, ఎం.రాంబాబు మాట్లాడుతూ ఒక పక్కన రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదవారికి, ఇల్లు ఇస్తున్నామంటూనే, పేదల భూములు 22ఎ లో పెట్టి అన్యాయం చేయడం దారుణమన్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి సర్వేనెంబర్ 137/3 గోలగాం గ్రామపంచాయతీకి చెందిన సమృద్ధి వెంచర్‌లో ప్లాట్లు కొన్న 104 మంది సభ్యులు రోడ్డు పాలు కాకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమృద్ధి వెంచర్ నిర్వాహకులు రమణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి రమణ, లోకేష్, సూర్యారావు, జగదీష్, అప్పలరాజు, బాధితులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న గొలగాం సమృద్ధి వెంచర్ బాధితులు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

లోపూడిలో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వడ్డాది

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చుని సిడిపిఓ ఉషారాణి తెలిపారు. బుచ్చియ్యపేట మండలం లోపూడి అంగన్వాడీ కేంద్రం- 2లో సెక్టార్ వైజ్ పోషకాహార మాసోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించి, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పోషకాహార ప్రాముఖ్యతను వివరిస్తూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పుష్ప, సూపర్వైజర్లు రాజేశ్వరి, సంతోషి, అనిత, కో-ఆపరేటివ్ అధ్యక్షులు సాయం రమేష్, మీసాల మోహన్, సర్పంచ్ మెరుగు కుమారి బాబురావు, అంగన్వాడీ కార్యకర్తలు కడియం జ్యోతి, సత్య కృష్ణవేణి, మహిళ పోలీస్ కామాక్షి పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని చీమలపల్లి గ్రామంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ ఏషియన్ పెయింట్స్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సియాద్రి నాగ నూకరాజు, ఎంపీటీసీ సభ్యుడు నాగిరెడ్డి నాగేశ్వరరావు, అంగన్వాడి సూపర్వైజర్ పైడికొండ, అంగన్వాడీ కార్యకర్తలు రాయి లక్ష్మి దేవి, శివలక్ష్మి, అనూష, భవాని పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని వాడచీపురపల్లి పంచాయతీ పందివానిపాలెం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టకాహార మాసోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ లలిత కుమారి, సూపర్‌వైజర్ ఉమా, ప్రగతి, పూజిత, పంది సోహిత, అర్జున్, వైస్ ఎంపీపీ భూష అప్పలరాజు, పిఎస్‌ఎఎస్ చైర్మన్ బురదరాజు, వైస్ ప్రెసిడెంట్ కెవి సత్యనారాయణ బి ముత్యాలరావు నీలిమ పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-కె.కోటపాడు

ప్రభుత్వం అందించే పథకాలు పొందేందుకు ప్రతి రైతు ఈ-క్రాప్ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని మేడిచర్ల గ్రామంలో ఈ క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ- క్రాప్ వల్ల ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే పరిహారంతో పాటు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సబ్సిడీ ధరలకే అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, వ్యవసాయ సహాయకులు హరీష్, సుదీర్, రైతులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : పంట నమోదు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహన్ రావు అన్నారు. మండలంలోని కొత్తపెంట, కలిగొట్ల, బి.కింతాడ గ్రామాల్లోని పంట పొలాల్లో మంగళవారం పర్యటించి పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈనెల 15వ తేదీ నాటికి పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. పిఎం కిసాన్ ఈకేవైసీ చేయించుకోలేని రైతులు వెంటనే ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వై.కాంతమ్మ, ఏఈఓ కిరణ్ కుమార్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి

ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద, నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తం నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై 15 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాల వయసు కలవారై ఉండాలన్నారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. 60 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టేషనరీ ఉచితంగా అందజేయబడుతుందని చెప్పారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పించబడుతుందని, శిక్షణకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు. ఆశక్తి గల అభ్యర్థులు 7780275922, 9394885164 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

సమగ్రంగా ఓటర్ నమోదు

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఓటర్ల నమోదు కార్యక్రమం సమగ్రంగా ఉండాలని మాడుగుల నియోజకవర్గ ఈఆర్‌ఓ అనిత అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో తహసీల్దార్ ఎం.లక్ష్మి అధ్యక్షతన మంగళవారం బిఎల్వోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకే ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు వేరు వేరు చోట్ల ఉన్నట్లయితే వారిని ఒకే ఇంటి నెంబర్ లో ఉన్న ఓటర్ గా సీరియల్ నెంబర్లు ఇచ్చి వాటర్ జాబితాలో చేర్చేందుకు బిఆర్‌ఓలు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సి హెచ్ సుబ్బలక్ష్మి, బిఆర్వోలు, బిఎల్వోలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

40 శాతం రాయితీపై గడ్డి కోత యంత్రాలు

ప్రజాశక్తి-కశింకోట : 40 శాతం రాయితీపై గడ్డి కోసే యంత్రాలు అందిస్తున్నట్లు నరిశింగబిల్లి పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య మణి తెలిపారు. మంగళవారం గొబ్బూరులోని రైతు భీశెట్టి మహాలక్ష్మి నాయుడుకు 2హెచ్‌పి మోటర్ సామర్థ్యం ఉన్న గడ్డి కోసే యంత్రాన్ని అందజేశారు. ఈ యంత్రంతో గడ్డిని ముక్కలుగా చేయడం ద్వారా మేత వృధా కాకుండా పశువులు పూర్తిగా తింటాయని తెలిపారు. అలాగే పశువులు 10-15శాతం ఎక్కువ పశు గ్రాసాన్ని తీసుకోవడం ద్వారా 5 నుంచి 10 శాతం పాల దిగుబడి పెరుగుతుందని చెప్పారు. సర్పంచ్ మళ్ళ మణి మాట్లాడుతూ గడ్డి కోసే యంత్రం పూర్తి ధర రూ.33,790 కాగా రూ.20,382కు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చింతలపాలెం పశువైద్య సహాయకురాలు రూపవతి, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంపిపి

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తగరంపూడి సచివాలయం పరిధిలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను మంగళవారం ఎంపిపి గొర్లి సూరిబాబు సందర్శించారు. ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. మధ్యాహ్న భోజన పథకం రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. పిల్లలందరికీ రుచికరమైన భోజనం వడ్డించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు రాకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదిగిరి అప్పారావు, వైస్ ఎంపీపీ అయితా ఆనంద్ రాము, వెంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపిటిసి రాపేటి వెంకటేష్, గ్రామ వైఎస్‌ఆర్‌సిపి పార్టీ అధ్యక్షులు యన్నంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గొట్టివాడలో ట్రైనీ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి- సబ్బవరం : ట్రైనీ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్ మండలంలో మంగళవారం పర్యటించారు. గొట్టివాడ గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించారు. సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు. పథకాల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్బికే కేంద్రాన్ని, వెల్ నెస్ సెంటర్ ను, హౌసింగ్ లే ఔట్‌ను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ నాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఒంగోలు నుంచి తెచ్చిన తోడపెద్దు మృతి

ప్రజాశక్తి-కశింకోట : వారం రోజుల క్రితం ఒంగోలు నుంచి తీసుకొచ్చి కశింకోట గ్రామానికి అప్పగించిన తోడపెద్దు మృతి చెందింది. రెండు రోజుల నుండి ఈ తోడపెద్దు అనారోగ్యంతో ఉంది. పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మృతి చెందింది. వైద్యం చేసినా బతికించుకోలేకపోయామని యాదవ్ సంఘం సభ్యులు ఆవేదం వ్యక్తం చేశారు. ఊరేగింపుగా తీసుకెళ్లి తోడపెద్దను సమాధి చేశారు.

ప్రజాశక్తి
బుధవారం 6 సెప్టెంబర్ 2023

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నర్సీపట్నంలో సర్వేపల్లి చిత్రపటానికి పలువురు నివాళి

భీమునిపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్య నారాయణ రాజు (వాసురాజు) అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి, కార్యాలయం ఆవరణలో విగ్రహానికి నివాళు లర్పించారు. మండలస్థాయిలో 15 మంది ఉత్తమ ఉపాధ్యా యులను సత్కరించారు. జెడ్‌పిటిసి గాడు వెంకటప్పుడు, బోని బంగారునాయుడు, కొప్పల ప్రభావతి, గాడు శ్రీను, ఎండిఒ పి.వెంకటరమణ, ఎంఇఒ శివరాణిపాల్గొన్నారు.

స్థానిక విశాఖ లా కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.పద్మలత వైస్ ప్రిన్సిపల్ నేతేటి అరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, స్వామి నాయుడు, పాల్గొన్నారు.

గాజువాక : శ్రీనగర్‌లోని ఆపిల్ ఐ స్కూల్, టిఎస్ఆర్, టిబికె కళాశాలలు సంయుక్తంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాయి. శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ప్రొఫెసర్ ఇక్బాల్ అహ్మద్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కళాశాల చైర్మన్ టి.బలరామకృష్ణ, కరస్పాండెంట్ టి.ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, స్కూల్ ప్రిన్సిపల్ పమేలా ముఖర్జీ పాల్గొన్నారు. గణిత ఉపాధ్యాయిని జహదా ఖానమ్‌కు ఆపిల్ రత్న అవార్డుగా రూ.25వేలు నగదు బహుమతిని అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులు 8 మందిని ఎంపికచేసి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు.

విశాఖపట్నం : బీచ్ రోడ్డులోని గాయత్రి విద్యా పరిషత్ ఎంఎల్‌బిటి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గాయత్రి విద్యాసంస్థల ఉపాధ్యక్షులు ఆచార్య డి.దక్షిణామూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు ఆచార్య ప్రగడ రాజు గణపతి, ప్రిన్సిపల్ కె.మధురవాణి ఆధ్వర్యాన ఉత్తమ ఉపాధ్యాయురాలు టి.సరోజినీదేవిని సత్కరించారు.

కొమ్మాదిలోని చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో వివిధ విభాగాల అధ్యాపకులను కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అ సత్కరించారు. ఎలక్ట్రానిక్స్ విభాగం అధ్యాపకురాలు నున్న శివలీలను జెఎన్‌యుటి-జివి అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ కెసిబి.రావు సత్కరించారు.

ఎంవిపి కాలనీ : ఉషోదయ జంక్షన్ వద్దగల కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.సాయిలక్ష్మి మాట్లాడారు. తొలుత ఆమెను స్కూలు అధ్యాపక బృందం, విద్యార్థులు సత్కరించారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు, తెలుగు ఆచార్యులు డాక్టర్ అయ్యగారి సీతారత్నం, అన్నంశెట్టి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

ఆరిలోవ : ఆరిలోవ మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవంలో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరై టీచర్‌గా పనిచేసిన పాత అనుభావాలను గుర్తు తెచ్చుకొని పిల్లలకు కాసేపు పాఠాలు బోధించారు.

ఆరిలోవ భారతీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో అధినేత ఎంవి.రావు ఉపాధ్యాయులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. 12వ వార్డు ఆరిలోవ కాలనీలో వైసిపి సీనియర్ నాయకులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యాన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. పిఐ.బాలరాజు, హుస్సేన్, మౌళి, అర్జున్,మోహన్, సంతోష్, శ్రీను,సత్యానారాయణ పాల్గొన్నారు.

మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ గీతం వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ దయానంద సిద్దవట్టం, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పాల్గొన్నారు.

మాధవధార : సెయింట్స్ ఆన్స్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అన్నపూర్ణ, కరస్పాండెంట్ రవీంద్ర, ఇన్‌ఛార్జి మాధవి పాల్గొన్నారు.

గోపాలపట్నం : గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బి.వాసుదేవరావు, గ్రంథాలయాధికారి ఎన్‌వి.నరసింహం, సహాయకులు ఓంకార్ పాల్గొన్నారు.

పిఎం పాలెం : చంద్రంపాలెం పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబును, ఉపాధ్యాయులును సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ టూ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ అడపా లవరాజు, ఎంఇఒలు పద్మావతి, గంగరాజు, వైసిపి నాయకులు బంక సత్యం, మజ్జి వెంకట్రావు, పాంర్రంకి శ్రీను, పాల్గొన్నారు.

బోని జిల్లా పరిషత్ పాఠశాలలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు ఆధ్వర్యాన 50 మంది ఉపాధ్యాయులను సత్కరించి, మెమోంటోలు అందజేశారు. సర్పంచ్ బోని అప్పలకొండ సన్యాసినాయుడు, హెచ్ఎం కృష్ణారావు, ఉపాధ్యాయులు వసుంధర, ఈశ్వరరావు, గౌరీశంకర్ పాల్గొన్నారు. వెల్లంకి రవీంద్ర భారతి గ్లోబల్ పాఠశాలలో ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎస్.వెంకటేష్, ప్రిన్సిపల్ మంగలక్ష్మి, ఎజిఎంలు ఉమామహేశ్వరరావు, రమణ పాల్గొన్నారు. గొట్టిపల్లి న్యూలైఫ్ పాఠశాలలో కరస్పాండెంట్ శ్యామ్ మాథ్యూస్, జయ శ్యామ్ ఆధ్వర్యాన నిర్వహించారు. శొంఠ్యాం జడ్పీ హైస్కూల్లో పిహెచ్‌సి డాక్టర్ పి.పద్మ, డాక్టర్ రమేష్, రామవరం ప్రెసిడెంట్ ఎర్ర పైడిరాజు ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు.

కరాస: షీలానగర్‌లోని డెయిరీ స్కూల్ ఆడిటోరియంలో ఉపాధ్యాయులను ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యాన వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి సత్కరించారు. టెన్త్, ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, రెహమాన్, జియ్యాని శ్రీధర్, బెహరా భాస్కరరావు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని వికెపాలెంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొనిసుమారు 200 మంది ఉపాధ్యాయులను సన్మానించారు.

నర్సీపట్నం టౌన్ : స్థానిక ఐదురోడ్ల జంక్షన్‌లోని శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి. దమయంతి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి నిర్వహించారు రాధాకృష్ణన్ చిత్రపటానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నర్సీపట్నం టౌన్: బలిఘట్టం ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి నివాళులర్పించారు.

పెద్ద బొడేపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో వార్డుకౌన్సిలర్ రత్నం, స్కూల్ కమిటీ చైర్మన్ బేతిరెడ్డి విజయకుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించారు. గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం మాధవి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోపినాథ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వరహాలు నాయుడు జివి రమేష్ లు బ్రహ్మాజీ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి అచ్చమ్మ పాల్గొన్నారు.

నక్కపల్లి : పెదబోదుగల్లం హైస్కూల్‌లో హెచ్ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు ఎంఇఒ నరేష్ పాల్గొని,. సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీపాద సత్యదేవ శర్మ, సత్కరించారు. నక్కపల్లి హైస్కూల్లో జఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో హెచ్ఎం రాణి లలితను, ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు.

కోటవురట్ల : మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

రోలుగుంట :రోలుగుంట జిల్లా పరిషత్ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయిని పివిఎం.నాగజ్యోతికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవంలో కలెక్టర్ రవిపటాన్‌శెట్టి, ఎంపీ సత్యవతి, డిఇఒ వెంకట మహాలక్ష్మి అవార్డును బహూకరించారు.

రోలుగుంట, కుసర్లపూడి జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. మండలంలో బిబి.పట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల చైర్మన్ కిశోర్ గుప్తా, హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక భాష్యం స్కూల్లో ప్రిన్సిపల్ టేకు రమణ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులకు మెమోంటోలు అందజేశారు. బగులవాడ గ్రామంలో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్‌లో ఉపాధ్యాయులు ఎం రమేష్ బాబు, వి వెంకటరమణ, ఏ సత్యనారాయణ, వి నాగమణి, ఎం సత్యను సత్కరించారు. స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో గవర్నమెంట్ బాడీ ప్రెసిడెంట్ కొల్లూరు ఎస్ఎన్ మంగరాజు, కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయబాబు పాల్గొన్నారు. స్థానిక డైట్ కళాశాలలో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఇన్‌ఛార్జి విసి డాక్టర్ పి.శ్రీసుధ పాల్గొని అత్యుత్తమ పనితీరు కనబరిచిన అధ్యాపకులకు వెండి పతకాలు, సర్టిఫికెట్స్, నగదు ప్రోత్సాహకాలు అందచేశారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు పాల్గొన్నారు.

దేవరాపల్లి : స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఎంఇఒలు బి.పడాల దాసు, వి.ఉషారాణి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్ స్కూల్‌లో స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబుల్ కుమార్ సర్వేపల్లి చిత్ర పటానికి నివాళులర్పించారు. కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపాల్ రూపనంది పాల్గొన్నారు. పరవాడపాలెంలోఉగ్గిని గంగునాయుడు సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉగ్గిని రమణమూర్తి, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అనకాపల్లి కలెక్టర్

కె.కోటపాడు : స్థానిక అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీం ఆధ్వర్యంలో సర్వేపల్లి విగ్రహానికి ఆదికవి నన్నయ యూనివర్సిటీ పూర్వ విసి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు, ఎంఈఓ-1 కూనిరెడ్డి సత్యనారాయణ, ఎంఈఓ-2 డివిడి.ప్రసాద్ నివాళులర్పించారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. అమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన కె.కోటపాడు మండలం కొరువాడ జెడ్‌పి హైస్కూల్‌లో హెచ్ఎం కమల కుమారిని సన్మానించారు. ట్రస్టు చైర్మన్ గొంప వెంకటరావు, లెక్కల సత్యనారాయణ మాస్టార్ పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి, రాజాం, సీతయ్యపేట, గున్నంపూడి, పెద్ద మదిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుచ్చయ్యపేట జాజిమొగ్గల ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.

చోడవరం : స్థానిక డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి విగ్రహానికి ప్రిన్సిపల్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి కిరణ్ కుమార్ పూలమాలలు వేశారు. సీనియర్ అధ్యాపకులు జి.సత్యనారాయణను ఘనంగా సన్మానించారు.

పరవాడ : మండలంలోని గొన్న కళాశాలలో అధ్యాపకులు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల సెక్రటరీ గొన్న హేమ చెంద్‌నాయుడు, ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

యలమంచిలి : యలమంచిలి స్టేషన్ రోడ్డు జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన గురుపూజోత్సవంలో డిఇఓ వెంకటలక్ష్మమ్మను సత్కరించారు. మంచి ప్రతిభతో పనిచేస్తున్న సోషల్ టీచర్ ఫ్లోరెన్స్‌ను డిఇఒ సత్కరించారు. ఎంఇఒ మీనాక్షి, హెచ్ఎం భవాని పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్.తిరుపతిరావు సర్వేపల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఉపాధ్యాయులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వి.శిరీషా సర్వేపల్లి చిత్ర పటానికి నివాళులర్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీపీ బోకం సూర్యకుమారి రాము నాయుడు సత్కారించారు. ఎంపీడీఓ రమేష్ నాయుడు, వైస్ఎంపీపీ శరగడం ఝాన్సీలక్ష్మి రాణి పాల్గొన్నారు.

ఉత్తమ గురువులకు ఘనసత్కారం

సీతామాణిక్యంను సత్కరిస్తున్న మంత్రి బొత్స

సీతమ్మధార : ఎయు న్యాయశాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె.సీతామాణిక్యానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అవార్డు అందజేశారు. సీతామాణిక్యం ప్రస్తుతం గాంధీయన్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం,గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ బోధన, పరిశోధనా పురస్కార అవార్డు అందజేశారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ప్రవీణ్ ప్రకాష్, జె.శ్యామలరావు, వీసీ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక గుండాల ఆదిసచివాలయ సమావేశ మందిరంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 63 మందిని కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి, ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి సన్మానించి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. డిఇఒ వెంకట లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని బేతపూడి కేజీబీవీ తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్‌బిటిఎస్.దేవి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కలెక్టర్ రవి, ఎంపీ సత్యవతి చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు.

పరవాడ : కలపాక పాఠశాల ఉపాధ్యాయుడు మహమ్మద్ జాకీర్ అలీకి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకోవడంతో జనసేన నాయకులు సత్కరించారు.

కశింకోట : తాళ్ళపాలెం హైస్కూల్ వికలాంగ ఉపాధ్యాయుడు కొర్రుపోలు వెంకటేశ్వరరావుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ రవి అందజేశారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అన్నపూర్ణ

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది కెజిబివి ప్రత్యేకాధికారి కోసూరి అన్నపూర్ణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఎయులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా స్వీకరించారు.

ఆనందపురం : మండలంలోని గట్టుపల్లి జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం రుత్తలు సన్యాసిరావు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డును జిల్లా కలెక్టర్ మల్లికార్జున నుంచి స్వీకరించారు. సహచర ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

రోలుగుంట: మండలంలో ఎంపిపి పాఠశాలల్లో ముగ్గురు, రోలుగుంట జెడ్‌పిహెచ్ఎస్‌లో ఒకరికిఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వచ్చాయని ఎంఇఒలు జాన్ ప్రసాద్, జగ్గారావు తెలిపారు. కొండలపాలెం హెచ్ఎం ఈశ్వరప్రసాద్, శరభవరం హెచ్ఎం ఎవిఎస్‌ప్రసాద్, ఎన్.కొత్తూరు హెచ్ఎం వి.ప్రభాకర్, రోలుగుంట జెడ్‌పిహెచ్ఎస్ ఇంగ్లీష్ టీచర్ పివిఎన్.నాగజ్యోతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారన్నారు.

రావికమతం : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా గోళ్ళ వరహాలు దొర ఎంపికపై కవగుంట గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు, గ్రామపంచాయతీ ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మంగళవారం విశాఖ ఏయు కాన్వెన్షన్ హాల్లో కలెక్టర్ మల్లికార్జున్, డిఇఒల చేతుల మీదుగా వరహాల దొర అవార్డును అందుకున్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన గురువులకు సన్మానం

అచ్యుతాపురం : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.మహిమరావు, కె.మురళీకృష్ణ ఆధ్వర్యాన మార్టూరు ఎంపియుపి పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సబ్బారపు నూకరాజు, శ్రీనివాస్‌రాజు, సత్యనారాయణ, రేఖ, కుమారి, శాంతి తదితరులను ఎంఇఒ సిఆర్‌కె దేవరాయలు సన్మానించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిఎస్.ప్రకాష్, నాయకులు ఎం.సూర్యలక్ష్మి, సుభాషిణిదేవి, జాషువా, రవికుమార్, అరుణకుమారి, నీరజ, ఎస్తారురాణి, కొండబాబు, అప్పయ్యమ్మ, విద్యాసాగర్, నాగరాజు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఆధ్వర్యాన సత్కారం

తూతూమంత్రంగా గడపగడపకూ..

ప్రజాశక్తి -యస్ రాయవరం : మండల కేంద్రమైన రాయవరంలో తూతూమంత్రంగా నిర్వహించడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. మంగళవారం ఉదయం మండల కేంద్రంలో సచివాలయం 2 పరిధిలో పాయకరావుపేటఎమ్మెల్యే గొల్ల బాబురావు గడపగడపకూ కార్యక్రమంలో పాల్గొన్నారు. గామంలోని ప్రజల సమస్యలు ఏమిటని తెలుసుకోకుండా, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఒక్కరి చేతికి ఇచ్చి ఫోటోలు తీసుకోవడానికే కార్యక్రమం పరిమితం అయింది. గొల్లవీధిలో డ్రైనేజీలు, కుళాయిలు లేవని స్థానికులు విన్నవించినప్పటికీ, సమస్యలు అడిగేలోపే అడిగిన ప్రతి దానికీ చేసేద్దాం అన్నమాటే తప్ప ఎక్కడా, ఎవ్వరికీ తగిన వివరణ ఇవ్వక పోవడంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు. వచ్చామా,ఇంటింటికి తిరిగామా, వెళ్లిపోయామా అన్నట్లు ప్రభుత్వ ప్రతిష్టాత్మక గడపగడపకూ కార్యకమం సాగిపోయందని పలువురు ఆరోపిస్తున్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

ప్రజాశక్తి -యస్ రాయవరం : మండలంలో గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్పందన చేయూత ఫౌండేషన్ అధినేత బుచ్చిరాజు ఆధ్వర్యంలో పాఠశాలకు ఉపయోగపడే బీరువాను వితరణగా అందజేశారు. ఈ విషయంపై ఫౌండేషన్ అధినేత బుచ్చిరాజు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా ఎంతోమందికి సహాయ సహకారాలు అందించామని, నలుగురికి ఉపయోగపడే కార్యక్రమాలను స్పందన చేయూత ఫౌండేషన్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూళి శ్రీనుబాబు, ఫౌండేషన్ సభ్యులు రూపదేవి, రామరాజు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - యస్ రాయవరం : మండలంలో సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం కీటక జనిత వ్యాధుల పట్ల ఆశాలకు వైద్యాధికారి ఎస్ఎస్వి.శక్తిప్రియ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క ఆశా కార్యకర్త యాప్‌లో ప్రతి రోజూ లాగిన్ అయ్యి అందులో ఎలిజిబుల్ కపుల్స్ డేటా, ఐఎఫ్ఎ , విటమిన్ఎ లబ్ధి పొందే పిల్లలు వివరాలు, విహెచ్ఎస్ఎన్‌సి, విహెచ్ఎన్‌సి సమావేశాల డేటా, గర్భిణులు, వ్యాధి నిరోధక టీకాలు పొందిన చిన్నారులు, లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆశా నోడల్ పర్సన్ ఎం.రత్న సఖి పర్యవేక్షణలో హెల్త్ విజిటర్ వై.సూర్యకుమారి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, గ్రామ సచివాలయం హెల్త్ సెక్రటరీలు, మలేరియా ఇన్ చార్జ్ నోడల్ పర్సన్ పిఎన్‌విఎస్ .ప్రసాద్ పాల్గొన్నారు

యథేచ్ఛగా తాగునీరు వృథా

వృథాగా పోతున్న తాగునీరు

ప్రజాశక్తి -యస్ రాయవరం: మండలంలోని చినగుమ్ములూరు గ్రామం నుండి రామయ్యపట్నం గ్రామానికి నీటి సరఫరా చేసే పైపులైను పాడవడంతో వారం రోజులుగా తాగునీరు వథాగా పోతోంది. దీనిపై గ్రామస్థులు పలుమార్లు సమాచారం ఇచ్చినా, అధికారులు స్పందించడం లేదు. ప్రస్తుతం వేసవిని తలపించేలా ఎండలు మండుతుండడంతో నీటి వినియోగం పెరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో నీటి వృథాతో ఆయా గ్రామాలకు నీరు అందని స్థితి ఉంది, అంతేకాక నీరు వృథాగా పోతున్న చోట రోడ్డు బురదగా మారి మరో కొత్త సమస్య ఉత్పన్నమౌతోంది.

ఈ విషయంపై పంచాయతీ సిబ్బందిని వివరణ కోరగా, అటువంటిదేమీ లేదంటూ కొట్టిపారేశారు. దీన్ని బట్టి పంచాయతీ సమస్యలపై వారికి ఎంతనిబద్ధత ఉందో తెలుస్తోందని పలువురు అంటున్నారు. కాగా నీటి వృథాపై మూడు రోజుల క్రితమే పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసానని ఆ ప్రాంత వాలంటీరు అంటునానరు..పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా తమ వద్ద పైపులైనును బాగుచేసేందుకు సిబ్బంది సరిపోవటం లేదని, బయటి వ్యక్తులను కూలి పనికి పిలవగా ఎవరూ రావడం లేదని అంటున్నారు .అందుకే పైపులైనుకు మరమ్మతులు చేయలేకపోతున్నామని స్పష్టం చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం

మండల పరిషత్ సిబ్బందిపై జెడ్‌పి సిఇఒ ఆగ్రహం

ఎంపిడిఒ, ఇతర సిబ్బందిని ప్రశ్నిస్తున్న జెడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి -కోటవురట్ల: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీరామమూర్తి హెచ్చరించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న మండల పరిషత్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాష్ బుక్‌లో రూ.75 లక్షలు నిధులున్నా ఎందుకు పనులు నిర్వహించి ఖర్చు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ఎక్కడెక్కడ, ఏయే పనులు జరుగుతున్నాయో రికార్డులు తనిఖీ చేశారు. మంజూరైన పనులకు ఎందుకు వర్క్ ఆర్డర్ ఇవ్వలేదని, తంగేడు గ్రామంలో రుద్రభూమికి నాలుగు లక్షల ఎందుకు ఖర్చు అని ప్రశ్నించారు.

గొట్టువాడ డిజిటల్ లైబ్రరీకి నిధులు కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు, అనంతరం హాజరు పట్టి తనిఖీ చేసి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు, క్యాష్‌బుక్ అప్డేట్ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, సిబ్బంది ఏం చేస్తున్నారు? ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు, మీకు జీతాలు దండగ అంటూ సిబ్బందిపై విరుచుకుపడ్డారు, విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, తగు చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. ఎంపిడిఒ కాశీ విశ్వనాథరావు, పరిపాలనాధికారి చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి పాల్గొన్నారు.

కరువు పీడిత రైతులను ఆదుకోవాలి

.ఎండిన వరినారుమళ్లను పరిశీలిస్తున్న అప్పలరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి : తీవ్రమైన వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఎపివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గొడిచెర్లలో స్థానిక నాయకులు, రైతులతో కలిసి ఎండిన వరి నారుమళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా నేడు అనకాపల్లి జిల్లాలో తీవ్రమైన కరువు ఛాయలు నెలకొన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి కరువు జిల్లాగా ప్రకటించి, కరువు నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాలు సక్రమంగా కురవకపోవడం వలన వరి నారుమడులతోపాటు, అక్కడక్కడ వేసిన నాట్లు కూడా ఎండిపోతున్నాయన్నారు..వర్షాభావ పరిస్థితులకారణంగా ఎక్కడా వరునాట్లు పడలేదని, వరిమడులు ఖాళీగా దర్శనమిస్తున్నాయని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోయిన వరిని పరిశీలించి ,రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు రుణాలు మాఫీ చేసి వెంటనే రుణాలు మంజూరు చేయాలని, కరువు నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.రైతులకు, కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. పంటలబీమా వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఎం.రాజేష్, స్థానిక నాయకులు ఎన్.గోవింద్, ఎన్ఎస్‌వి సత్యనారాయణ, నీటి సంఘం మాజీ అధ్యక్షులు జి.రమణ, ఎన్.తేజ, ఎన్.తిరుపతిరావు, కె.చిన్నయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

వారం రోజులుగా సచివాలయం మూసివేత

ప్రజల అవస్థలు.. పట్టించుకోని అధికారులు

తాళం వేసి ఉన్న సచివాలయం వద్ద వేచి చూస్తున్న వృద్ధురాలు

ప్రజాశక్తి ఎస్ రాయవరం : మండలంలో రేవు పోలవరం సచివాలయంలో సిబ్బంది కొరతతో వారం రోజులుగా తెరవపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రేవు పోలవరం కొత్తరేవు పోలవరం సచివాలయం నిర్మాణ దిశలో ఉంది. రైతు భరోసా కేంద్రంలో సచివాలయంలో కొనసాగుతుంది. వారం రోజుల నుండి సచివాలయానికి తాళం వేసి ఉండడంతో గ్రామస్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. వైయస్సార్ భరోసా కోసం మహిళలు వస్తున్న సమయంలో సచివాలయానికి తాళం వేసి ఉండడంతో వెనుదిరిగి పోతున్నారు. దీనికి సంబంధించి మంగళవారం ఆఖరి తేదీ కావడంతో రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గడిచిన నాలుగేళ్లుగా సచివాలయంలో సిబ్బంది కొరతతో సకాలంలో పనులు జరగక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న అధికారులు కన్నెత్తి చూడలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రేవు పోలవరంలో సచివాలయం సిబ్బందిని అందుబాటులో ఉంచాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారుల స్పందన, వివరణ, చర్యలు ఎలా ఉంటాయో చూడాలి.

ఆటో డ్రైవర్ నిజాయితీ

దొరికిన సెల్‌ఫోన్‌ను తిరిగి ఇచ్చేస్తున్న ఆటోడ్రైవర్ నానాజీ

ప్రజాశక్తి -కొత్తకోట : ఆటోలో లభ్యమైన రూ 20 వేలు విలువైన సెల్‌ఫోన్‌ను తిరిగి ఫోనుదారునికి అందజేసిన కొత్తకోట శ్రీశాంతి ఆటో యూనియన్ డ్రైవర్ సబ్బి నానాజీ నిజాయితీపై పలువురు ప్రశంసలు కురిపించారు. రోలుగుంట మండలంలోని కె. నాయుడుపాలెం గ్రామానికి చెందిన తమరాన పవన్ కుమార్ నర్సీపట్నం నుంచి రోలుగుంట వరకూ ఆటో లో ప్రయాణం చేశారు. అదే ఆటోలో తన సెల్ ఫోన్ మరిచి దిగిపోయాడు. కొత్తకోటలో డ్రైవర్ నానాజీ వెనక సీట్‌లో ఫోన్ మోగడంతో దాన్ని తీశాడు. విషయాన్ని స్థానిక ఆటో యూనియన్ ప్రతినిధులకు తెలియపరచి, అందులో ఫోన్ నెంబర్ ఆధారంగా యువకునికి ఫోన్ అప్పగించారు. ఆటోడ్రైవర్ నానాజీ నిజాయితీని పలువురు అభినందించారు...

బంద భూముల సమస్యను పరిష్కరించండి

తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన దళితులు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో పందూరు శివారు బంద ప్రాంత భూముల వివాదం పరిష్కరించాలని కోరుతున్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు జగనన్నకు చెబుదాంలో విన్నవించిన వారు, మంగళవారం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని, బైఠాయించారు. దీనిపై వారు చెప్పిన వివరాలివి. తాండవ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో సమీపంలోని జోగుంపేట దళితుల భూములు రిజర్వాయర్ సమీపంలో ఉండడంతో, వారికి పునరావాసం కల్పిస్తూ 51 మంది దళితులకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున భూమిని పందూరు శివారు బందలో1989లో 102 ఎకరాలను అందజేశారు. దీనికి సంబంధించిన పాసుపుస్తకాలు కూడా రైతుల వద్ద ఉండగా, వాటి ఆధారంగా ప్రభుత్వ పెట్టుబడిసాయం రైతుల భరోసానుకూడా పొందుతున్నామని వారు అంటున్నారు.

అయితే నర్సీపట్నం ఆర్‌డిఒగా సూర్యారావు వచ్చినపుడు భూమి నుంచి తమను వెళ్లగొట్టారన్నారు ప్రస్తుతానికి ఆ భూమికి సంబంధించి 1బి అడంగల్, పట్టాదార్ పాసు పుస్తకాలు, అన్ని దళితుల పేరు మీదే ఉన్నాయని, ప్రస్తుతం రైతు భరోసా కూడా అందుకుంటున్నట్లు తెలిపారు, కలెక్టర్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం లో ఫిర్యాదు చేశామన్నారు. తమకు న్యాయం జరిగే వరకు ఎక్కడికైనా వెళతామని, ఎంతటి పోరాటానికైనా సిద్ధమని దళితులు స్పష్టం చేస్తున్నారు.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఎం అధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా వాటి నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు.గడిచిన నాలుగున్నరేళ్లలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఒత్తిళ్లకు తలొగ్గి గృహ, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్లను బిగించడంతోపాటు ఎపుడో పదేళ్ల క్రితం వాడిన విద్యుత్‌కు ఇపుడు ట్రూ అప్, సర్దుబాటు, ఇంధన ఛార్జీల పేరుతో అదనను బిల్లులను వసూలు చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని పిలుపునిచ్చారు. నిత్యవసర వస్తువులపై అధిక ధరలను అరికట్టాలన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కాయని మండిపడ్డారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వంగానీ, ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామన్న ముఖ్యమంత్రి జగన్‌గానీ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదన్నారు. గ్రామీణ ఉపాధి నిధులను పెంచి రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. సోమనాథ్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలన్నారు. ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ నర్సీపట్నం మండలంలో వివిధ రకాల ప్రభుత్వ భూములను సాగుచేస్తున్న రైతులకు సాగు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.కార్యక్రమలో సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి,కె. రామకృష్ణ, విజయ, నానాజీ, రాము, సాంబ తదిరులు పాల్గొన్నారు.